క్లుప్తంగా

నేడు మండల సమావేశం

చెన్నూరు : చెన్నూరు మండల సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం 10 గంటలకు స్థానిక మండల పరిషత్ సభా భవనంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సురేష్‌బాబు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి అధికారులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ సభ్యుడు, ప్రజాప్రతినిధులు హాజ రు కావాలని ఆయన కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

మైలవరం (జమ్మలమడుగు రూరల్): మైలవరంలోని ఏపీ గురుకుల పాఠశాల (బాలికలు)లో 2023-2024 విద్యా సంవత్సరానికి 5,6,7,8 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ జె.వి. ప్రభావతి దేవి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు ఈ నెల 24వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.

పరిహారం పెంచాలని వినతి

జమ్మలమడుగు: నంద్యాల–జమ్మలమడుగుకు సంబంధించిన హైవే రోడ్డు నిర్మాణంలో తమ భూములకు పరిహారం ఎక్కువగా ఇప్పించాలంటూ కన్నెలూరుకు చెందిన రైతులు ఆర్డీఓ జి. శ్రీనివాసులకు వినతి పత్రం సమర్పించారు. సోమవారం వారు స్పందన కార్యక్రమంలో ఆర్డీఓను కలిసి తమ సమస్యను వివరించారు.

జాగ్రత్తలు తీసుకోవాలి

చింతకొమ్మదిన్నె: వడ దెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని హోమియోపతి వైద్యుడు షాకీర్ హుస్సేన్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని జడ్పీ హై స్కూల్‌లో హోమియోపతి దినోత్సవం సందర్భంగా హోమియోపతి వైద్య విధానం పితామహుడు క్రిష్టియన్ ఫ్రెడరిక్ శామ్యూల్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. విద్యార్థులకు వడ దెబ్బ నివారణ మందులను వేశారు.

పది పరీక్షల కేంద్రం తనిఖీ

లింగాల : పదవ తరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని పులివెందుల ఆర్డీఓ వెంటేశులు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన లింగాలలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆయన తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పరీక్షా కేంద్ర అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎగ్జామినేషన్ చీఫ్ రవిచంద్రారెడ్డి మాట్లాడుతూ సోమవారం నిర్వహించిన మ్యాథ్స్ పరీక్షకు 204మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా.. 203 మంది హాజరయ్యారన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

కమలాపురం: కమలాపురం నగర పంచాయతీ కార్యాలయంలో మంగళవారం జరగనున్న మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి హాజరు కానున్నారని నగర కమిషనర్ రాజశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు హాజరు కావాలని ఆయన అందులో పేర్కొన్నారు.

అభివృద్ధికి సహకరించాలి

చెన్నూరు : పంచాయతీ అభివృద్ధికి సహకారాన్ని అందించాలని సర్పంచ్ సిద్దిగారి వెంకట సుబ్బయ్య, కార్యదర్శి రామసుబ్బారెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం పంచాయతీ కార్యాలయంలో అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. సర్పంచ్, కార్యదర్శులు మాట్లాడుతూ చెన్నూరు కొత్తరోడ్డుపై నుంచి వనం వీధి వరకు డీఎంఎఫ్ ఫండ్ ద్వారా రూ. కోటి వ్యయంతో ఇరువైపులా డ్రైనేజీ, సిమెంటురోడ్డు పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

జీఎస్టీని తొలగించాలి

జమ్మలమడుగు: కేంద్ర ప్రభుత్వం చేనేతపై విధించిన జీఎస్టీని తొలగించాలని సీపీఎం నాయకుడు శివనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట చేనేత కార్మికులతో కలిసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ చేనేతపై జీఎస్టీ విధించడం ద్వారా వస్త్ర రంగంపై పెనుభారం పడుతుందన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

వేంపల్లె : చలివేంద్రం ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎన్టీఆర్ సర్కిల్‌లో ఇమామ్ సాబ్ (లాడ్జి) జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు.

వాటర్ ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మైలవరం (జమ్మలమడుగు రూరల్): మైలవరం మండలంలోని గంగులనారాయణపల్లెలో నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక శాసనసభ్యులు సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులతో కలసి ఆయన వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గ్రామంలో ఏపీఎస్‌పీసీఎల్ కంపెనీ ద్వారా ప్లాంట్‌ను రూ. 7.50 లక్షలతో నిర్మించామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ చాపాల సుబ్బరాయుడు, జడ్పీటీసీ మహాలక్ష్మి, ఎంపీటీసీలు రామసుబ్బారెడ్డి, కుమార్, సర్పంచ్‌లు నిరంజన్, జగదీశ్వరరెడ్డి, ఎంపీడీఓ వై. రామచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ధన్నవాడ మహేశ్వరరెడ్డి, శివ గుర్విరెడ్డి, చేరెడ్డి చెన్నకేశవరెడ్డి, వినయ్ కుమార్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్.. ఓ మహాయజ్ఞం


కమలాపురంలో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి


జమ్మలమడుగులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

కమలాపురం: జగనన్నే మా భవిష్యత్... మా నమ్మకం నువ్వే జగన్ .. కార్యక్రమాన్ని మహా యజ్ఞంగా భావించి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నిర్వహించిన సచివాలయ కన్వీనర్ల, గృహ సారథుల, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించాలన్న దృఢ సంకల్పంతో సీఎం జగనన్న పాలన సాగిస్తున్నారన్నారు. నాలుగేళ్లలో 87శాతం కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించారన్నారు. పార్టీ ఆదేశాల మేరకు మీరంతా ప్రతి ఇంటికి తిరిగి వారికి చేకూరిన లబ్ధిని వివరించి, రాష్ట్ర ప్రజలకు ఎంత మేరకు ప్రయోజనం చేకూరిందో వివరించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రతి ఇంటిని సర్వే చేసి మా నమ్మకం నువ్వే జగన్ డోర్ స్టిక్కర్లు అతికించాలన్నారు. అలాగే వారి సెల్‌ఫోన్‌తోనే మిస్డ్ కాల్ ఇవ్వాలన్నారు.

నంబర్ వన్ సీఎంగా వైఎస్ జగన్

సువర్ణపాలన అందజేస్తున్న సీఎం వైఎస్ జగన్ దేశంలోనే నంబర్ వన్ సీఎంగా నిలిచారని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ×మా నమ్మకం నువ్వే జగన్៖ డోర్ స్టికర్లు విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ సుపరిపాలన అందించేందుకు సీఎం జగనన్న వలంటీర్, సచివాలయ, ఆర్‌బీకే వ్యవస్థలను తీసుకువచ్చి ప్రజల చెంతకే పాలన తెచ్చారన్నారు. వ్యవస్థలను పూర్తిగా మార్చి ప్రజలకు మంచి సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు. ఈ వ్యవస్థలు దేశానికే ఆదర్శం అయ్యాయని, తద్వారా నంబర్ వన్ సీఎం జగన్ మోహన్ రెడ్డి అని కీర్తింపబడుతున్నారన్నారు. గతంలో బాబు పాలన 14 ఏళ్లు చూశామని, పాలనంతా అవినీతి, రాక్షస, దుర్మార్గ పాలన అన్నారు. ఈ నాలుగేళ్లు జగనన్న పాలనకు, గత పాలనకు ఎంతో తేడా ఉందన్నారు. ప్రభుత్వం తరపున పేద ప్రజలకు ఏమేమి చేయాలో అదంతా జగనన్న చేస్తున్నారని కొనియాడారు. ప్రజల సమస్యలను బట్టి ఒక్కో కుటుంబానికి రూ.50 వేలు మొదలుకుని రూ.10 లక్షల వరకు అందించారన్నారు. మీడియా వ్యూస్ కోసం కాకుండా న్యూస్ కోసం పని చేయాలన్నారు. ఒక వ్యక్తి కోసం, ఒక కుటుంబం కోసం కాకుండా, ప్రజల కోసం మీడియా పని చేయాలన్నారు. ఒకప్పుడు మంచి క్రెడిబులిటి ఉన్న పత్రిక ప్రస్తుతం దాదాపు 40శాతం సేల్స్ పడిపోయాయన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్ సీపీ నాయకులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, మోహన్ రెడ్డి, ఎస్‌సీ పుల్లారెడ్డి, మహ్మద్ సాదిక్, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, ఆర్‌వీఎన్ఆర్, జగన్‌మోహన్ రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, కొండారెడ్డి, దేవదానం తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరు : జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నియోజకవర్గ వ్యాప్తంగా పండుగ వాతావరణంలో కొనసాగుతోందని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన స్థానిక ఎంపీపీ కార్యాలయంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంపై సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులతో నిర్వహిచిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్‌వీఎస్ఆర్, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, గణేష్‌రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ నిరంజన్‌రెడ్డి, చెన్నూరు టౌన్ సచివాలయాల కన్వీనర్ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

వేంపల్లె : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తోనే రాష్ట్ర ప్రగతి, అభివృద్ధి సాధ్యమని వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వేణుగోపాల్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని సంఘం వీధి, చాకలి వీధులలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలతో ఆరా తీశారు. గత టీడీపీ ప్రభుత్వ పాలన, ప్రస్తుత పాలన తీరుపట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ఇడుపులపాయ గ్రామంలోని మారుతినగర్, మల్లేలమ్మ తల్లి నగర్ ప్రాంతాలలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కటిక చంద్రశేఖర్, వార్డు సభ్యులు వెంకటేష్, బికారి, వైఎస్సార్‌సీపీ నాయకులు భాస్కర్ రాజు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

లింగాల : మండల పరిధిలోని పార్నపల్లె గ్రామంలో సోమవారం జగనన్నే మా భవిష్యత్తు – మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు బాబురెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని సచివాలయాలకు వైఎస్సార్‌సీపీ నాయకులు వెళ్లి కూపన్లు, స్టిక్కర్లు, సెల్ స్టిక్కర్లు, బ్యానర్లు, వాల్ స్టిక్కర్లను పంపిణీ చేశారు. అనంతరం పార్నపల్లె గ్రామంలో వైఎస్సార్‌సీపీ గ్రామ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. వారి అనుమతితో ఇంటింటికి స్టిక్కర్లను అతికించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పార్నపల్లె నాయకుడు గొర్తి రాఘవయ్య, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కర్లా రమేష్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ కడప పార్లమెంటరీ కన్వీనర్లు సారెడ్డి చంద్రశేఖరరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, చిన్నకుడాల సర్పంచ్ నాగేంద్రారెడ్డి పాల్గొన్నారు.

పులివెందుల టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాయని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని అంకాలమ్మ పేట, శ్రీరామ టెంపుల్, రాజీవ్ కాలనీ సచివాలయాల పరిధిలో జగనన్నే మా భవిష్యత్ – మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌లు సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్పలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళుతూ ప్రభుత్వ పథకాల లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వ పాలన ఎలా ఉంది. ఇంకా ఏవైనా సంక్షేమ పథకాలు కావాలని ప్రజల నుంచి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం పార్టీ నిర్దేశించిన ఫోన్ నెంబర్‌కు ప్రజల మొబైల్ నుంచి మిస్డ్ కాల్ ఇప్పించారు. అనంతరం సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు ప్రతి ఇంటి ముంగిట మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అతికించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్లు పార్నపల్లె కిశోర్, డేనియల్, కొండ్రావు, లక్ష్మీభార్గవి, లక్ష్మీప్రసన్న, రాజేశ్వరి, రాజశేఖర్, కో.ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి, జేసీఎస్ ఇన్‌చార్జి చంద్రమౌళి, హౌసింగ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ శైలజ, ఆలయ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, మాజీ చైర్మన్ యార్వ వెంకటసుబ్బయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు సోపాల వీరా, పద్మనాభరెడ్డి, రసూల్, రాజేష్, సంపత్, బాల అశ్వర్థ రెడ్డి, శ్రీరాములు, బాబు, కొండయ్య, కుళ్లాయప్ప పాల్గొన్నారు.

జమ్మలమడుగు: సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ప్రభుత్వ పథకాలు పొందిన లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి వారి అనుమతితో జగనన్నే మా భవిష్యత్తు స్టిక్కర్లు అంటించాలని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ అధ్యక్షతన సచివాలయ వార్డు కన్వీనర్లు, గృహ సారథులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత పరిపాలన మరింత ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో వార్డు సచివాలయాలను, వల్లంటీర్లను ఏర్పాటు చేసి ప్రజలకు నవరత్నాల పథకాలు అందజేస్తున్నారన్నారు. చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ మాట్లాడుతూ జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం చాలా ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం చేపడుతోందన్నారు. ఈకార్యక్రమంలో హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బడిగించల విజయ లక్ష్మి, కౌన్సిలర్లు సలోమి, పోచిరెడ్డి, ముల్లాజానీ , నూర్జహాన్, కోఆప్షన్ సభ్యులు ఫయాజ్ , లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిపురం : వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రతి ఒక్కరూ పేర్కొంటున్నారని వైఎస్సార్‌సీపీ మండల నాయకులు కిశోర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, కేశవరెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని సింహాద్రిపురం, గురిజాల, బిదినంచర్ల, హిమకుంట్ల సచివాలయాల పరిధిలోని సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటి ముంగిట మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అతికించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు జాఫర్, మనోహర్‌రెడ్డి, సర్పంచ్ రామ్మోహన్, వైఎస్సార్‌సీపీ నాయకులు బషీర్, మహమ్మద్, సురేష్, మల్లికార్జునరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, జయచంద్రారెడ్డి, శేఖరరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నజీర్, భాస్కర్‌రెడ్డి, రవీంద్రనాథరెడ్డి, ఆయా గ్రామాల సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు, పాల్గొన్నారు.

వేముల : రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికి లబ్ధి చేకూరుతోందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ లింగాల ఉషారాణి, వైఎస్సార్‌సీపీ మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని వేల్పుల గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు – మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిర్మల, సొసైటీ అధ్యక్షుడు మాధవరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రవిశంకర్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.


వేంపల్లె: మా నమ్మకం నువ్వే జగన్ పోస్టర్‌ను అందిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


సింహాద్రిపురం: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు


లింగాల : జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు బాబురెడ్డి


పులివెందులలో ప్రభుత్వ పథకాల లబ్ధిని తెలుసుకుంటున్న వైఎస్ మనోహర్‌రెడ్డి


వేముల: వేల్పులలో ఇంటికి స్టిక్కర్ అతికిస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ లింగాల ఉషారాణి

సూట్ లేకుండా చీనీ కాయలు కొనుగోలు

– పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి

పులివెందుల రూరల్ : రైతులు పండించిన చీనీ కాయలకు మార్కెట్ యార్డులో సూట్ లేకుండా చీనీ కాయలను వ్యాపారులు కొనుగోలు చేయడం అభినందనీయమని పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప ఆధ్వర్యంలో రైతులు తెచ్చి చీనీ కాయలకు వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో (టన్ను) రూ.20 వేలు నిర్ణయించగా.. నారాయణ రెడ్డి రూ.29 వేలకు పాట పాడి 18 టన్నుల ఏ గ్రేడ్ చీనీ కాయలను దక్కించుకున్నారు. అదే రైతులకు సంబంధించి బి గ్రేడ్ చీనీ కాయలను రూ.10 వేలతో రెండున్నర చీనీ కాయలను దక్కించుకున్నారు. అలాగే మరో రైతు పండించిన చీనీ కాయలను భాస్కర్ అనే వ్యాపారి రూ.26,500లకు ఏ గ్రేడ్ చీనీ కాయలను వేలంలో దక్కించుకున్నారు. ఈ సందర్భంగా పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి కృషితో ఈ మార్కెట్ యార్డును నిర్మించామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ ఉద్యాన శాఖ బోర్డు మెంబర్ శివప్రసాద్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్వోత్తమరెడ్డి, సైదాపురం సురేష్, ప్రతాప్‌రెడ్డి, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


చీనీ కాయల వేలం పాటను పర్యవేక్షిస్తున్న పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, తదితరులు

రక్తదాన శిబిరం

పులివెందుల/ పులివెందుల రూరల్ /వేంపల్లె : వైఎస్సార్‌సీపీ నాయకుడు దంతలూరు కృష్ణ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. సోమవారం దంతలూరు కృష్ణ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని పూలంగళ్ల బస్టాప్ వద్ద మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్ ఖాదర్ బాషలు ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డిలు ప్రారంభించారు. అలాగే డీకే యువసేన ఆధ్వర్యంలో పట్టణంలోని రక్తనిధి కేంద్రంలో డీకే యువసేన నాయకులు రక్తదానం చేశారు. పట్టణంలోని ఆలయాలలో పూజలు నిర్వహించారు.

– వైఎస్సార్‌సీపీ నాయకుడు దేవర్ల చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో అనాథ వృద్ధులకు అల్పాహారం పంపిణీ చేశారు. రాజీవ్ నగర్ కాలనీలో ఉన్న వృద్ధాశ్రమంలో షేక్ రఫి ఆధ్వర్యంలో వృద్ధులకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమానికి మండల ఉపాధ్యక్షుడు బాబా షరీఫ్ హాజరై వృద్ధులకు భోజన ప్యాకెట్లను అందించారు.

– పట్టణంలోని శ్రీవీరనారాయణస్వామి అంధుల ఆశ్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నవీన్, హరి కుమార్, రామాంజనేయరెడ్డి, మధుసూదన్ రెడ్డి, బాబా తదితరులు అంధులకు అన్నదానం చేశారు.


రక్తదానం చేస్తున్న డీకే యువసేన అభిమానులు

ఘనంగా సిరిబండి మహోత్సవం

సింహాద్రిపురం : మండల పరిధిలోని అంకాలమ్మ గూడూరులో వెలసిన అంకాలమ్మ తల్లి తిరుణాల సందర్భంగా సోమవారం సిరిబండి మహోత్సవం నిర్వహించారు. పురాతన ఆచారం ప్రకారం అంకాలమ్మతల్లి అమ్మవారికి కంకణదారణ చేసిన 5రోజులకు గ్రామస్తులంతా కలిసి సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సిరిబండిని లాగారు. మధ్యాహ్నం నుంచి సిరిబండికి ఎద్దులతో గుడి చుట్టూ ప్రదక్షిణలు చేయడంతో తిరుణాల ప్రారంభమైందని ఆలయ చైర్మన్ అశోక్‌రెడ్డి తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమమే జగనన్న ధ్యేయం

చక్రాయపేట: అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగుతోందని చక్రాయపేట మండల ఇన్‌చార్జ్ వైఎస్ కొండారెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఆయన మండలంలోని సురభి గ్రామం నాగలగుట్టపల్లెలో షాపింగ్ కాంప్లెక్స్ , ప్రభుత్వ వైద్యశాల ప్రహరి తదితర నిర్మాణాలకు సంబంధించి స్థలాలను పరిశీలించారు. అలాగే నిర్మాణంలో ఉన్న సచివాలయం, ఆర్బీకేను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నాగలగుట్టపల్లె పీహెచ్‌సీ ప్రహరితో పాటు ప్రాంగణంలో అభివృద్ధి పనులకు రు.2 కోట్లు నిధులు మంజూరయ్యాయని చెప్పారు. నాగలగుట్టపల్లె బస్టాండ్‌లో సుమారు 52 గదుల షాపింగ్ కాంప్లెక్స్, జిమ్ తదితరాల ఏర్పాటుకు అంచనాలు తయారు చేయించి నిధులు మంజూరు చేయిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, జడ్పీటీసీ సభ్యుడు శివప్రసాదరెడ్డి, మండల సమన్వయకర్త ఓబుళరెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, సర్పంచ్ శ్రీనివాసులు, సింగిల్ విండో అధ్యక్షుడు సురేష్ రెడ్డి, మండల యూత్ కన్వీనర్ రామాంజనేయ రెడ్డి, మండల జేసీఎస్ అధ్యక్షుడు రామాంజులరెడ్డి పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు

జమ్మలమడుగు: ప్రతి నిరుపేదకు నవరత్నాలతో కూడిన సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని శాసనసభ్యుడు డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కన్నెలూరులోని సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మతో కలసి నిర్వహించారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఇంటింటికి అధికారులతో కలిసి వెళ్లారు. సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత పరిపాలనలో పెనుమార్పులు తీసుకుని వచ్చారు. వార్డు, గ్రామ సచివాలయాల ద్వారా మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు నేరుగా వారి ఖాతాలలో జమ చేస్తున్నామన్నారు. చంద్రబాబు హయాంలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. సమాజం బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్న సిద్ధాంతంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటకశాఖ డైరెక్టర్ జయన్న, కోఆప్షన్ సభ్యుడు లక్ష్మయ్య, ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ మార్బుల్ శ్రీను, హృషికేశవ రెడ్డి, వేణు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు

వీరపునాయునిపల్లె: ప్రజల సమస్యలను తెలుసుకోవడం కోసమే ప్రభుత్వం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తోందని ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని అనిమెల గ్రామంలో మండల కన్వీనర్ రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని వారిని అడిగి తెలుసుకొన్నారు. ఎస్సీ కాలనీలో సిమెంటు రహదారి ఏర్పాటు చేయాలని కాలనీవాసులు ఆయన్ను కోరారు. వెంటనే సిమెంటు రహదారి నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అర్హులందరికీ పథకాలు అందజేస్తున్నామన్నారు. పక్కా గృహం నిర్మించుకొనేందుకు ఇసుక కావాలని వికలాంగుడు జయరాజ్ .. ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ఎంత ఇసుక అవసరమైతే అంత ఉచితంగా అందించాలని సర్పంచ్ నరేష్‌రెడ్డికి సూచించారు. రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ నరేష్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ గోపాల్‌రెడ్డి, సంగమేశ్వర దేవస్థానం చైర్మన్ శివాంజనేయరెడ్డి, సర్పంచు నరేష్‌రెడ్డి, ఎంపీటీసీ రాఘవ యాదవ్, ఎంపీడీఓ చంద్రశేఖర్‌రెడ్డి, తహసీల్దార్ ఉదయ భారతి, నాయకులు శ్రీనివాసుల్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, శంబురెడ్డి, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని పెద్దనపాడు గ్రామంలో మంగళవారం ఉదయం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పాల్గొంటారని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జీ ఎం సురేంద్రనాథ్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

రైతు భరోసా కేంద్రంలో దరఖాస్తు చేసుకోండి

కొండాపురం: మండలంలో వైఎస్సార్ రైతు భరోసా పథకం కోసం అర్హులై ఉండి రానివారు ఎవరైనా ఉంటే ఆయా రైతు భరోసా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి. అరుణ సోమవారం తెలిపారు. ఆమె మాట్లాడుతూ గతంలో పట్టాదారు పాసుపుస్తకం కొత్తగా వచ్చి ఉండి ఉంటే అర్హత గల రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతానెంబర్, రైతు ఫోన్‌నెంబర్ వివరాలు సిబ్బందికి ఇచ్చి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

మసీదు అభివృద్ధికి రూ.5 లక్షలు

పెద్దముడియం: పెద్దముడియంలోని మసీదు అభివృద్ధికి రూ.5 లక్షల నిధులు మంజూరు అయినట్లు మండల కన్వీనర్ చవ్వా క్రిష్ణారెడ్డి తెలిపారు. పెద్దముడియంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించినపుడు ఎమ్మెల్యే డా.సుధీర్ రెడ్డి దృష్టికి ముస్లింలు మసీదు అభివృద్ధికి నిధుల మంజూరుకు కృషి చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ఉన్నతాధికారులతో మాట్లాడి మసీదు అభివృద్ధికి రూ.5 లక్షల నిధులు, రూ.50 తన సొంత నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లింలు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గ్యాస్ శివారెడ్డి, అంజి రెడ్డి, ప్రసాద్ రెడ్డి, కె.షఫి పాల్గొన్నారు.

దివ్యాంగులకు భరోసా

పులివెందుల : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేయూతతో దివ్యాంగులకు భరోసా కల్పించడం జరిగిందని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని దివ్యాంగుల కార్యాలయంలో దివ్యాంగులకు రూ.2లక్షలు విలువ చేసే మూడు చక్రాల సైకిళ్లు, వీల్ చైర్లు, సీపీ చైర్లు, రోలేటర్లు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డిలతో కలిసి ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, దివ్యాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథరెడ్డి, కౌన్సిలర్లు పార్నపల్లె కిశోర్, మల్లి, వైఎస్సార్ సీపీ నాయకులు డేనియల్, కృష్ణమూర్తి, చంద్రమౌళి, రసూల్, రాజా, మానవత సంస్థ అధ్యక్షుడు డీవీ కొండారెడ్డి, భవిత స్కూలు ఉపాధ్యాయులు ప్రకాశమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ కార్యాలయాన్ని మార్చకుండా చూడండి

చెన్నూరు : ఐసీడీఎస్ కార్యాలయ విభజనలో భాగంగా కడప బాలాజీనగర్‌లో ఉన్న ఐసీడీఎస్ గ్రామీణ కార్యాలయాన్ని చింతకొమ్మదిన్నె మండలానికి మార్చకుండా చూడాలని మండల అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు సోమవారం ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ సమక్షంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప బాలాజీనగర్ రూరల్ పరిధిలో ఉండే కార్యాలయాన్ని చింతకొమ్మదిన్నెకు మార్చినట్లయితే అక్కడ మీటింగ్‌కు వెళ్లి రావడానికి తమకు చాలా ఇబ్బందులు ఉన్నాయని వారు తెలియజేశారు. ఈ విషయమై అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని, వారికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, పులివెందుల.
O.S.No. 105/2021

కె. రాఘవ కుళ్ళాయప్ప S/o. కె.కుళ్ళాయప్ప - వాది
Vs
పి. రామచంద్ర రావు S/o. పి. గంగిశెట్టి, వేంపల్లి. - ప్రతివాది

వాది, ప్రతివాది పైన సదరు దావాను దాఖలు చేసినారు. ప్రతివాది హాజరు నిమిత్తం 26-04-2023వ తేదిన స్వయంగా కానీ, లేదా వకీలు ద్వారా కానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. అలా హాజరు కానిచో ప్రతివాది పరోక్షంగ కోర్టు వారు తీర్మానం చెయ్యబడును అని తెలియజేయడమైనది.

వాది తరుపు న్యాయవాదులు
ఎం.ఓబులరెడ్డి, MA., LLB.,
డి.శివరాజు, B.Tech., LLB, పులివెందుల.